### పని లేకుండా ఉద్యోగాలిచ్చే ఆ ముఠా వెనక అసలు కథ?

నూకల సీతారామారావ్ కథ

# ఎర్రజుట్టు భాగోతం

ఇది జరిగింది 1890 సంవత్సరంలో.

చలి కాలం.

ఓ రోజు నేను నా స్నేహితుడు షెర్లాక్ హోమ్స్‌ని కలిసేను అతని ఆఫీసులో.

అప్పుడతను ఓ లావుపాటి ఎర్రజుట్టున్న వ్యక్తితో ఏదో విషయంపై సుదీర్ఘంగా చర్చిస్తున్నాడు.

షెర్లాక్ హోమ్స్ నన్నుచూసి చిరునవ్వుతో ఆహ్వానించి ఆ ఎర్రజుట్టతనితో— "ఇతను నా ప్రియ స్నేహితుడు డాక్టర్ వాట్సన్. నేను ఛేదించిన ఎన్నో కేసుల్లో ఇతని సహాయం ఎంతగానో ఉంది"— అంటూ అతన్ని విల్సన్‌గా నాకు పరిచయం చేసేడు.

"ఇక చెప్పండి—" అన్నాడు హోమ్స్ విల్సన్‌తో.

విల్సన్ మొదలెట్టేడు తన కథ, జేబులోంచి ఓ వార్తపత్రికని బయటికి తీస్తూ.


విల్సన్ గురించి చెప్పాలంటే అతనికున్న ఎర్రటి జుట్టు తప్ప ప్రత్యేకంగా ఏమీ కనిపించలేదు నాకు.

అయితే అతన్ని కొద్దిసేపు పరీక్షగా చూసిన షెర్లాక్ హోమ్స్— "విల్సన్ గారొక సాధారణ వ్యక్తి. అతను కొద్ది రోజులు మాన్యుల్ లేబర్‌గా పనిచేసేడు. కొద్ది రోజులు చైనాలో ఉన్నాడు. ఈ మధ్యే వ్రాతపని బాగా చేసేడు--" అన్నాడు.

దాంతో విల్సన్ ఖంగుతిన్నాడు.

వెంటనే— "ఇవన్నీ మీకెలాతెలుసు హోమ్స్?" అన్నాడు ఆశ్చర్యంగా.

"దానికేముంది. మీ ఎడం చేయికన్నా కుడిచెయ్యి కొంచెం బలంగానూ, పెద్దగా



నూ ఉంది. మీ ఫుల్ షర్ట్ కుడిచేతికున్న బటన్ ఎంతగానో మెరుస్తోంది, ఎడమవైపు బటన్‌లా కాకుండా. పైగా ఎడమ మోచేయి దగ్గర షర్ట్ కిందభాగం బాగా నల్లగా మాసిఉంది. అందువల్ల మీరీమధ్య వ్రాతపని బాగా చేసేరని చెప్పొచ్చు. పోతే మీ చేతి మీదున్న పచ్చబొట్టు చూస్తే చెప్పొచ్చు మీరు చైనాలో కొంతకాలం ఉన్నట్టు.

ఎంచేతంటే ఇలాంటి పచ్చబొట్టు అక్కడే వేస్తారు కాబట్టి.

విల్సన్ మరోసారి అచ్చెరువొందాడు. తర్వాత ఆ పేపర్లోని 'ప్రకటన'ని హోమ్స్ నాకిచ్చి చదవమన్నాడు. దాంట్లో ఇలా ఉంది—

కావలెను—

—హాప్‌కిన్స్ అనబడే ఓ కోటీశ్వరుడిచే స్థాపించబడ్డ 'ఎర్రజుట్టు వాళ్ళ ట్రస్ట్'లో ఓ వేకెన్సీ ఉంది. ఎర్రటి జుట్టుంది, 21 సంవత్సరాలకన్నా పైవయసున్న వాళ్ళు అప్లయ్ చేసుకోవచ్చు.

—వారానికి జీతం నాలుగు పౌండ్లు.

పని చాలా సునాయాసం.

ఇష్టమున్న ఎర్రజుట్టు వ్యక్తులు ఫ్లీట్ స్ట్రీట్‌లో ఉన్న మా ఆఫీస్‌కి అప్లయి చేయండి—''

అది చదివిన నాకు ఆశ్చర్యమేసింది.

వెంటనే హోమ్స్ విల్సన్‌తో— ''నీ గురించి పూర్తి వివరాలు చెప్పు'' అంటూ నా వంక చూసి నన్ను నోట్ చేయమని చెప్పాడు.

ఆ వార్తాపత్రికపేరు 'మార్నింగ్ క్రానికల్' అది. 1890 ఆగస్టు 7 నాటిది.

విల్సన్ చెప్పే విషయాలు నేను నోట్ చేసుకోడం మొదలెట్టాను.

''నేను కుదువ వ్యాపారం చేస్తాను. మా దుకాణం ఆక్స్‌ఫర్డ్ స్ట్రీట్‌లో ఉంది. నా దగ్గర ఇద్దరు పనిచేసేంత పని ఉంటుంది. కానీ ప్రస్తుతం ఒకతనే ఉన్నాడు. అతనికి నేనిద్దామనుకునే జీతంలో సగం చాలన్నాడు. పని నేర్చుకున్న తర్వాత ఎక్కువ చేయండని, తనంతట తానే అన్నాడు.''

''అతని పేరు డేవిడ్. అతని వయస్సు 30 వరకూ ఉంటుంది''

''అయితే మువ్వు చాలా లక్కీ—'' అన్నాడు హోమ్స్.

నిజమే కానీ డేవిడ్‌కో బలహీనతుంది. ఫొటోగ్రఫీ గురించి గంటల తరబడి మా ఆఫీస్ క్రిందున్న సెల్లార్‌లో పడిఉంటాడు. మంచివాడు కాబట్టి నేనూ అంతగా పట్టించుకోను!

'అతనే ఓ రోజు ఈ పేపర్ తెచ్చి నాకు చూపించి ''నాకూ మీలాగే ఎర్రజుట్టుంటే ఎంత బాగుండేది—'' అంటూ ఈ ప్రకటనని చూపించేడు. ఎర్రజుట్టు వాళ్ళ ట్రస్ట్ గురించి వివరంగా చెప్పేడు. తనకి ఎర్రజుట్టు లేనందుకు ఎంతగానో బాధపడ్డాడు. నాకు ఎర్రజుట్టు ఉండటం మూలాన నన్నా ఉద్యోగానికి అప్లయి చేయమన్నాడు. పైగా ఆ ఉద్యోగం నా దినచర్యకి అంతరాయం కల్గదన్నాడు—''

''అందరిలా కాక మీకు తళతళలాడ్తున్న కత్తిలా ఎర్రజుట్టుండం మూలాన మీకే ఆ ఛాన్స్, ఇవ్వాళే అప్లయి చేయండి''— అన్నాడు డేవిడ్ ప్రకటనని నాకు ఆసక్తిగా చూపిస్తూ.

''అంతే హోమ్స్ గారూ నాకు దట్టమైన ఎర్రటి జుట్టు ఉండటం మీరు గమనిస్తూనే ఉన్నారు. వెంటనే నేనూ డేవిడ్ కలిసి ఆ ఆఫీసుకెళ్ళాం—'' అన్నాడు విల్సన్.

తర్వాత ఏమైందన్నట్టుగా చూసేడు హోమ్స్ విల్సన్ వంక.

విల్సన్ తిరిగి మొదలెట్టాడు చెప్పడం— 'ఆ ఆఫీస్ దగ్గర' లండన్‌లో ఉన్న ఎర్రజుట్టు వాళ్ళందరూ ఉన్నారా'' అన్నట్టుగా ఉంది సీను. కొన్ని వందల మంది ఎర్రజుట్టువాళ్ళు అప్లికేషన్స్ చేత్తో పట్టుకుని నుంచున్నారక్కడ. దాంతో నేను నీరుకారి పోయేను. అయితే నాకు డేవిడ్ ధైర్యం చెప్పేడు— వీళ్ళందరి జుట్టెక్కడా— మీ జుట్టెక్కడా? మీ జుట్టులో ఉన్న ఎరుపువెవరికీ లేదు. చాన్స్ మీదే అంటూ నన్ను మేడపై ఉన్న ఆఫీస్‌కి లాక్కెళ్ళాడు...''

విల్సన్ చెప్పుకుపోతున్నాడు.

''ఆ ఆఫీసు చాలా సింపుల్‌గా ఉంది. ఓ రెండు కుర్చీలు, ఓ బల్ల తప్ప ఇంకేవీ లేవు. ఆ ఆఫీస్ ఇన్ – ఛార్జ్ జుట్టు మాత్రం నా జుట్టు కన్నా ఇంకా ఎర్రగా ఉంది. అతనక్కడి కొచ్చిన ఒక్కొక్కరి జుట్టువంకే చూస్తూ వాళ్ళ జుట్టులో ఏదోవంకపెట్టి వాళ్ళని ఆ ఉద్యోగానికి పనికిరాని వాళ్ళుగా పంపించేస్తున్నాడు.''

''నన్నూ— నా జుట్టుని చూసిన మరుక్షణం అతని కళ్ళు మెరిసేయి. తను వెదుకబోయిన వ్యక్తి దొరికేడన్న ఆనందం అతని కళ్ళలో స్పష్టంగా కనబడింది''— అన్నాడు విల్సన్.

విల్సన్ చెప్పే విషయాలన్ని రాసుకుంటున్నాను జాగ్రత్తగా.

విల్సన్ తిరిగి మొదలెట్టేడు— ''అలా నన్నుచూసిన కాస్సేపటికి సడెన్‌గా అతను నా జుట్టుని రెండు చేతులా పట్టుకుని పీకడం మొదలెట్టేడు. నాకు బాధతో కళ్ళలో నీళ్ళు తిరిగేయి.'' అది చూసిన అతను ''మీరు విగ్గు పెట్టుకున్నారేమోనని అలా జుట్టు పీకేను— కంగ్రాట్స్! ఈ ఉద్యోగం మీకే ఖాయమైంది—' అన్నాడా ఎర్రజుట్టు ప్రబుద్ధుడు.

మీరుచేయాల్సిన పని చాలా తేలిక. రోజూ పదిగంటలనుండి రెండు గంటల వరకూ.

అయితే ఆ సమయాల్లో నాకూ నా



దుకాణంలో ఎక్కువ గిరాకీ ఉండేది కాదు. ఉన్నా దాన్ని డేవిడ్ చూసుకుంటాడని నేను నా ఆమోదాన్ని తెల్పేను. నేను చేయాల్సిన పని గురించి అతను చెప్పేడు.

"రోజూ విధిగా పదిగంటలు నుండి రెండింటివరకు ఆఫీసుకు రావాలి అంటూ— అక్కడున్న డిక్షనరీని చేతుల్లోకి తీసుకుంటూ— రోజూ ఇందులో ఉన్నదాన్ని పేజీవారీగా కాపీ చేయాలి అన్నాడు.

నాకెంతో ఆనందమేసింది. ఇంత తేలికైన పనేకదా అని.

నేనూ, డేవిడ్ తిరుగుముఖంపట్టేం.

ఆ మర్నాడే నేను డ్యూటీలో జాయినయ్యేను. అప్పుడప్పుడూ అతనొచ్చి నన్నుచూసి పోతున్నాడు. నేను ఆ డిక్షనరీ కాపీ చేయడం మొదలెట్టేను. అలా ఆ ఉద్యోగం ఎనిమిదివారాలు సాగింది. ప్రతి శనివారం ఆ ట్రస్టతనొచ్చి నాకివ్వాల్సిన జీతం ఇచ్చి పోయేవాడు. పోతూ పోతూ నేను రాస్తున్న పేపర్లవంక చూసేవాడొకసారి. అయితే ఉన్నట్టుండి ఆ వ్యాపారం ఒక్కసారిగా మూతపడింది—" అన్నాడు విల్సన్.

ఆశ్చర్యంగా నేనూ, హోమ్స్ చూసేం అతని వంక.

ఇవాళ ప్రొద్దున నేను ఆఫీస్కెళ్తే తాళమేసుంది. ప్రక్కగా ఓ బోర్డుంది "ఎర్రజుట్టు వాళ్ళ ట్రస్ట్ డిసాల్వ్ చేయబడింది, అక్టోబర్ 20, 1890'—అని.

అది విన్న నాకూ, హోమ్స్కీ నవ్వొచ్చి పెద్దగా నవ్వుకున్నాం. అలా నవ్వుతున్న మమ్మల్ని చూసిన విల్సన్కి కొంచెం కోపం వచ్చింది. దాంతో మేమిద్దరం మా నవ్వుని కంట్రోల్ చేసుకున్నాం.

"ప్రక్కగా ఉన్న ఆఫీసులో విచారిస్తే— "ఈ ఎర్రజుట్టు వాళ్ళ ట్రస్ట్లాంటిదేమీ లేదు. ఆ ఆఫీస్ని 'మోరిస్' అనబడే అడ్వొకేట్ తాత్కాలికంగా తీసుకున్నాడనీ, నిన్ననే ఖాళీ చేసేడని తెల్పింది."

"దాంతో నాకు మతిపోయినట్టయింది— ఇంత మంచి ఉద్యోగం పోయింది కదా అని. మా షాపుకి వెళ్ళి డేవిడ్కి చెప్పేను జరిగిందంతా."

డేవిడ్ కూడా ఆశ్చర్యపోయేడు నేను చెప్పింది విని. అయితే నాకు మాత్రం ఆ ఉద్యోగంపై మమకారం పోవడంలేదు. మీరే నాకు సహాయం చేసి పెట్టాలి ఆ ఎర్రజుట్టు వాళ్ళ ట్రస్ట్ ఎక్కడుందో వెదికి పట్టుకోవాలి—" అన్నాడు విల్సన్ హోమ్స్ వంక చూస్తూ.

వెంటనే రంగంలోకి దిగేడు హోమ్స్.

"చూడండి విల్సన్ గారూ! ఇది మీరనుకున్నంత సులభమైన విషయం కాదు. డిక్షనరీ రాయించి వారానికి నాలుగు పౌండ్లివ్వడంలోని ఆంతర్యం ఏమిటో తెల్సుకోవాలి. మొదటిసారిగా మీరు నాకు వివరంగా మీ దుకాణంలో పన్జేసే డేవిడ్ గురించి చెప్పండి—" అన్నాడు.

"అతను నా దగ్గర ఓ రెండు నెలలనుండి పన్జేస్తున్నాడు. ఎంతో నమ్మకస్తుడు. వయస్సు దాదాపు 30 వరకుంటుంది. అతని నుదిటిపై ఓ పెద్ద మచ్చుంటుంది. కొంచెం పొట్టిగా ఉంటాడు—" అన్నాడు విల్సన్.

"ఇక మీరెళ్ళొచ్చు. తప్పక మరో రెండ్రోజుల్లో మీరు నన్ను కలవండి– దీని వెనకేదో పెద్ద ప్లానుంది" అంటూ హోమ్స్ కళ్ళు మూసుకుని, సిగార్ నోట్లో పెట్టుకుని పొగ పీల్చుతున్నాడు. అలా హోమ్స్ ఉన్నప్పుడు అతనేదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడని అర్థం.

ఓ అరగంట తర్వాత నేనూ, హోమ్స్ బయల్దేరి ఆల్డర్‌గేట్ దగ్గరున్న విల్సన్ దుకాణంకేసి వెళ్ళేం. అక్కడున్నతన్ని అతని నుదుటిపై ఉన్న మచ్చని చూసి అతనే డేవిడ్ అని గ్రహించిన హోమ్స్, "నార్మన్ స్ట్రీట్‌కెలా వెళ్ళాలి'" అనడిగేడు అతన్ని పరీక్షగా చూస్తూ.

ఇతను చాలా తెలివైనవాడు. ఎర్రటి జుట్టు భాగోతానికి మూల పురుషుడు వీడే–" అన్నాడు హోమ్స్ మెల్లగా నాతో.

అలా అంటూ అక్కడ్నించి ఫుట్‌పాత్ పై తన చేతికర్రతో టకటకమని కొడ్తూ నడిచి వెళ్ళి అటుతర్వాత ప్రక్కగా ఉన్న ఓ చిన్న హోటల్లో మేమిద్దరం కూర్చుని కాఫీ తాగేం.

హోమ్స్ దీర్ఘంగా ఏదో ఆలోచిస్తున్నాడు ఆ తర్వాత నన్నుచూసి– "డాక్టర్! ఇవ్వాళ శనివారం కదూ! అయితే ఈ రాత్రి పదింటికి మీరు ఆఫీసులో నన్ను కలవాలి. నేననుకుంటోంది నిజమైతే, ఈ రాత్రి ఓ గొప్ప ఘోరం జరగబోతోంది. మనం దాన్ని ఆపాలి. మీరు నాదగ్గరకొచ్చేప్పుడు మీ పిస్టల్‌కూడా తీసుకురండి" అన్నాడు హోమ్స్ నాతో.

అయితే హోమ్స్‌తో ఇన్ని రోజులుగా ఉన్నా, ఇప్పుడు హోమ్స్ చేసినవన్నీ నేను చూసినా, నాకేమీ అర్థం కాలేదు. మరి హోమ్స్‌కేం అర్థమైందో– ఎలా అయిందో కూడా నేను ఊహించలేక పోయాను.

సరిగ్గా రాత్రి తొమ్మిది గంటలకల్లా బేకర్‌స్ట్రీట్‌లో ఉన్న హోమ్స్ ఆఫీసుకి చేరుకున్నాను.


హోమ్స్‌తోపాటు మరో ఇద్దరున్నారు ఆ సమయంలో అక్కడ.

అందులో ఒకతను పీటర్ అనబడే పోలీసాఫీసర్.

మరొకతన్ని 'మ్రెరీ వెదర్'గా పరిచయం చేసేడు హోమ్స్ నాకు. అతని మొహంలో ఏదో విచారం నాకు స్పష్టంగా కనబడింది.

అది గ్రహించిన హోమ్స్ మిస్టర్ మ్రెరీ వెదర్– ఈ రాత్రి మనం జరుపబోయే

## పెట్రోల్



"ఏవండి... కిరోసిన్ లేదు. త్వరగా పెట్రోల్ తీసుకురండి... కోడల్ని తగలెడదాం" అంది భార్య సింపుల్‌గా.

"ఇప్పుడు టైం ఏడు దాటింది. పెట్రోల్ బంకులు మూసేస్తారు. రేపు మాడ్దాంలే" విసుక్కున్నాడు భర్త.

నివాస్ (వికారాబాద్)

అడ్వెంచర్ సక్సెస్ అయితే మీకు 30వేల పౌండ్ల లాభం. అలాగే ఎన్నో ఏళ్ళనుండి పట్టుబడని 'జాన్ క్లే' అనబడే గజదొంగని పట్టుకున్నానన్న తృప్తి ఇన్స్పెక్టర్ జోన్స్కి మిగుల్తుంది. ఇక పదండి' అన్నాడు.

"మేమందరం ప్రొద్దున్నొచ్చిన ప్రదేశానికి చేరుకున్నాం. మెర్రీ వెదర్ మమ్మల్నందర్నీ ఓ పెద్ద బంగళాలోకి తీసుకెళ్ళేడు. ఆ బంగళా చూస్తే ఓ బ్యాంక్ లాగుంది. అందులో ఓ సొరంగంలోంచి క్రిందికెళ్ళేం. చేతికర్రతో భూమిమీద కొడ్తున్న మెర్రి వెదర్కి ఆ భాగం డొల్లగా ఉందన్న అనుమానం వచ్చింది. అడుగుదామనుకునే లోపే హోమ్స్ 'నిశ్శబ్దం' మన పని ప్రారంభమైందన్నాడు.

హోమ్స్ క్రిందకి వంగి అక్కడున్న నేలని జాగ్రత్తగా పరీక్షించేడు. తర్వాత "మనకి మరోగంట వ్యవధుంది. ప్రక్క వీధిలో ఉన్న విల్సన్ నిద్రకుపక్రమించందే వాళ్ళ పనిమొదలుకాదు—" అని మెర్రీ వెదర్తో—

మీ గురించి మీ బ్యాంక్ గురించి వివరంగా చెప్పండింతలో అన్నాడు హోమ్స్.

నేనే బ్యాంక్ చైర్మన్ని. మొన్నీ మధ్యే మేము 30 వేల పౌండ్లు ఖరీదుచేసే బంగారం కొన్నాం. అదిక్కడే ఉంది"— అన్నాడు.

చీకట్లో అతని మాటలు గంభీరంగా వినబడ్తున్నాయ్.

ఇంతలో హోమ్స్కి జోన్స్ చెప్పేడు తను తీసుకున్న జాగ్రత్తల గురించి— బ్యాంకికి దగ్గర్లోఉన్న అన్ని బార్లలో మఫ్టీలో పోలీసులనుంచినట్టు.

నేనూ నా జేబులోని రివాల్వర్ని చేతిలోకి తీసి జాగ్రత్తగా పట్టుకున్నాను.

మేమందరం అక్కడున్న పెద్ద పెద్ద పెట్టెల వెనక దాగి కూర్చున్నాం. ఓ రెండు గంటలసేపు కూర్చున్నాం. ఇంతలో నా కళ్ళకో వెలుగు కనిపించింది —గ్రౌండ్మీదుగా.

మరో కొద్ది క్షణాల్లో అక్కడున్న చదరపు రాయి మెల్లిగా తీపివేయబడింది. అందులోంచి ఒకతను మెల్లగా పైకొచ్చేడు. అతను లావుగా పొట్టిగా ఉన్నాడు. అతని వెంట మరొకతను పైకొచ్చేడు. అతని జుట్టు ఆ వెలుగులో ఎర్రగా మెరుస్తోంది.

ఇంతలో హోమ్స్ ఒక్కసారి ఆ పొట్టి వ్యక్తి కాలర్ని పట్టుకుని "జాన్ క్లే— ఇక నువ్వు పారిపోలేవు" అన్నాడు.

ఇన్స్పెక్టర్ వచ్చి ఆ ఎర్రజుట్టువాణ్ణి పట్టుకున్నాడు.

హోమ్స్ని గుర్తించిన జాన్ క్లే— "కంగ్రాట్స్ హోమ్స్! బాగా ప్లాన్చేసేవే నువ్వు—" అన్నాడు సాఫీగా.

"నువ్వంతకన్నా బాగా ప్లాన్ చేసేవుగా ఈ ఎర్రజుట్టు భాగోతం—" అన్నాడు హోమ్స్.

వెంటనే జోన్స్ అతనికి బేడీలు వేసేడు.

ఇంతలో బ్యాంక్ చైర్మన్ మెర్రీవెదర్ హోమ్స్ చేతుల్ని పట్టుకుని మీకెలా థాంక్స్ చెప్పాలో అర్థం కావడంలేదు. మీరు మా బ్యాంక్లో ఓ పెద్ద దొంగతనం కాకుండా

కాపాడేరు. మీ రుణం ఎలా తీర్చుకోవాలో—'
' అన్నాడు వినయపూర్వకంగా.

మర్నాడు ప్రొద్దున్నే హోమ్స్ ఆఫీసులో కూర్చుని నేనూ, హోమ్స్ టీ త్రాగుతున్నాం.

"చూడు వాట్సన్! ఈ ఎర్రజుట్టు వాళ్ళ ట్రస్ట్ ఐడియా జాన్ క్లే తెలివైన బుర్రది. ఈ బ్యాంక్‌కి కన్నం కొట్టాలంటే విల్సన్ దుకాణం క్రింద మొదలెట్టాలి. విల్సన్‌ని రోజూ నాలుగు గంటలు తప్పనిసరిగా దుకాణంలోంచి బయటికి పంపాలి. అందుకే ఈ డిక్షనరీ ఐడియా. కష్టంలేకుండా వారానికి నాలుగు పౌండ్లనేసరికి విల్సన్‌కి కూడా ఆశ పుట్టింది. అతని అసిస్టెంట్ తక్కువ జీతానికి ఇద్దరి పనిచేస్తున్నాడంటేనే నా కనుమానమొచ్చింది. అలా జాన్ క్లే విల్సన్ దుకాణంలో మకాం పెట్టేడు. ఫొటోగ్రఫీ అంటే ఇష్టం ఉందన్న మిషతో మాటిమాటికీ దుకాణం క్రింది భాగంలోని సెల్లార్‌లోకెళ్ళి కూర్చునేవాడు.

"అయితే జాన్‌క్లే తత్వం నీకెలా తెల్సింది?" అనడిగేను అమాయకంగా.

"విల్సన్ ఇంట్లో ఎవరైనా ఆడకూతురుంటే నా అనుమానం మరోలా ఉండేది. పైగా విల్సన్ బాగా డబ్బున్నవాడు కాదు. మధ్య తరగతి వ్యాపారం. అదీగాక డేవిడ్ అని చేరిన జాన్ క్లేకి ఫొటోగ్రఫీపై ఇష్టం ఉంది. అతడురోజూ దుకాణం సెల్లార్‌లో గంటలతరబడి కూర్చున్నాడంటేనే నాకను మానమొచ్చింది. ఆ రోజు డేవిడ్— అలియాస్ జాన్‌క్లేని దుకాణంలో కల్సినప్పుడు వాడి ప్యాంట్ మోకాళ్ళ దగ్గర మాసి ఉండటం చూసి, వాడు సెల్లార్‌లోంచి 'సొరంగం' త్రవ్వుతున్నట్టు గ్రహించేను. బహుశా నువ్వు గ్రహించేఉంటావ్ నేను ఫుట్‌పాత్‌పై ఆ రోజు కొట్టినప్పుడు వచ్చిన శబ్దం. క్రింద డొల్లగా ఉంటేనే వస్తుందా చప్పుడు. ఆ చప్పుడు దగ్గరగా ఉన్న ఆ బ్యాంక్‌కి దారి తీయడంలో నాకు ఈ మిస్టరీ సాల్వ్ అయిపోయింది.

వెంటనే స్కాట్లండ్ యార్డ్‌కి ఫోన్ చేసి జోన్స్‌ని పిల్చేను. తర్వాత బ్యాంక్ ఛైర్మన్ మ్రేరీ వెదర్‌ని పిల్చేను. ఆటు తర్వాత కథంతా నీకు తెల్సిందే—" అంటూ హోమ్స్ టీ సిప్ చేసేడు.



గడ్డ పెరుగు కావాలా?

కొంత మందికి గట్టి పెరుగంటే ఇష్టం! అయితే ఒక్కోసారి పెరుగు అంత గట్టిగా తోడుకోదు! అలాటి సమయాల్లో ఏం చేయాలి? ఓసారి ఇలా చేసి చూడండి. కొద్దిగా వేడిగా ఉన్న పాలలో కొద్దిగా పెరుగు తోడుపెట్టి గ్రైండర్‌లో బాగా మిక్స్‌చేసి ఎప్పటిలాగానే గిన్నెలో ఉంచండి. మీకోరిక తీరేలా గట్టి పెరుగు వచ్చి తీరుతుంది!

"అయితే నాకో చిన్న డౌట్—" అన్నా నేను.

'!ఏమిటీ?" అన్నట్టుచూసేడు హోమ్స్.


"వాళ్ళీ రోజే రాత్రి బ్యాంక్‌కి కన్నం వేస్తారని ఎలా ఊహించావ్—" అనడిగేను.

అదా! అన్నాడు హోమ్స్. అలా అంటూ వాళ్ళు ఎర్రజుట్టు ట్రస్ట్ మూసేశారు అంటేవాళ్ళకి విల్సన్‌తో పనయిపోయిందన్న మాట. అంటే సొరంగం త్రవ్వడం పూర్తయిందన్నమాట. అది కాకుండా ఆ రోజు శనివారం కావడంతో బ్యాంక్‌కి హాఫ్‌డే, మర్నాడు సెలవు. అదీకాక— బ్యాంక్ వాళ్ళు బంగారం వేరే చోటికి చేరేసేలోపే వాళ్ళు దాన్ని చేజిక్కించుకోవాలి,.అందుకే వాళ్ళు శనివారం రాత్రికే ముహూర్తం పెట్టుకున్నట్టు ఊహించేను. నా ఊహ నిజమైంది—" అన్నాడు హోమ్స్ ఆవలిస్తూ.

"మరి సెలవ్! రెస్ట్ తీసుకో—" అని అక్కడ్నుంచి కదిలేను మా హోమ్స్ తెలివికి జోహార్లర్పించుకుంటూ.

(సర్ ఆర్థర్ కానన్ డోయల్ రచించిన రెడ్ హెడెడ్ లీగ్‌కి స్వేచ్ఛానువాదం)

*



డిజైన్: ఆర్.సత్యవతి (మద్రాస్)